# వినాయక నిమజ్జనం..కీలక ఘట్టానికి సన్నాహాలు

**పంజగుట్ట, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో కీలకఘట్టమైన నిమజ్జనానికి సన్నాహాలు తుది దశకు చేరుకున్నాయి. 17వ తేదీన నిమజ్జనం సందర్భంగా బాలాపూర్ సహా నగరంలోని విగ్రహాల ఊరేగింపు, ఖైరతాబాద్ నిమజ్జనం, ప్రధాన ఊరేగింపుకు రూట్‌మ్యాప్‌ను నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్ విడుదల చేశారు. బాలాపూర్‌లోని అతి ముఖ్యమైన గణేష్ విగ్రహం నుంచి ప్రారంభమై హుసేన్‌సాగర్‌లో ముగిసే 19 కిలోమీటర్ల మేర పాదయాత్ర వివరాలను కమిషనర్ వెల్లడించారు. కట్టమైసమ్మ వద్ద హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోకి గుర్రం చెరువు ప్రవేశిస్తుందని అక్కడ నుండి 18 ముఖ్యమైన జంక్షన్‌ల మీదుగా వెళ్లే ప్రాంతాల్లో పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరిస్తున్నట్లు తెలిపారు. చార్మినార్, తెలుగుతల్లి బ్రిడ్జి సమీపంలోని ఊరేగింపు మార్గాలను పరిశీలించి విగ్రహాలను తరలించే వాహనాలు, ఎత్తు ఆధారంగా ఇప్పటికే పలు సూచనలు చేశామని వివరించారు..

**రూట్ మ్యాప్ ఇలా...**

**రూట్‌నంబర్ 1...** బాలాపూర్ గణేష్ శోభాయాత్ర బాలాపూర్ నుండి కేశవగిరి, చాంద్రాయణ గుట్ట, ఎంబీఎన్‌ఆర్ క్రాస్‌రోడ్డు, ఫలక్‌నామా రైల్వే బ్రిడ్జ్, అలియాబాద్, నాగుల్చింత, చార్మినార్, అఫ్జల్ బగుర్జాల్, ఎంజె మార్కెట్, బషీర్‌బాగ్, లిబర్టీ, ఎన్టీఆర్ మార్గ్, అంబేద్కర్ విగ్రహం, నెక్లెస్ రోడ్డు వరకు విస్తరించి ఉందని తెలిపారు.

**రూట్‌నంబర్ 2 సౌత్‌జోన్...** హుసేనీఆలం, బహదూర్‌పురా మీదుగా..

**రూట్‌నంబర్ 3 ఈస్ట్‌జోన్...** రామాంతపూర్, తార్నాక, హబ్సీగూడ, చిలకలగూడ ఎక్స్ రోడ్, కాచిగూడ, ఇస్మాయిలీ బజార్‌మీదుగా శోభాయాత్ర..

నగరంలో రూట్‌మ్యాప్‌ను విడుదల చేసిన పోలీసు కమిషనర్ సివి ఆనంద్



**రూట్‌నంబర్ 4 వెస్ట్‌జోన్..** ధూల్‌పేట, టప్పాచపుత్ర, రేతిబౌలి మీదుగా శోభాయాత్ర..

**రూట్‌నంబర్ 5 వెస్ట్‌జోన్..** ఎర్రగడ్డ, బల్కంపేట, యూసుఫ్‌గూడ, ఎన్టీఆర్ భవన్, అగ్రసేన్ జంక్షన్ మీదుగా హుసేన్ సాగర్‌కు చేరుకోవాలి.

**రూట్‌నంబర్ 6 నార్త్‌జోన్..** గణేష్‌టెంపుల్ సికింద్రాబాద్, బేగంపేట మీదుగా..

**రూట్‌నంబర్ 7..** ఖైరతాబాద్ మహా గణపతి శోభాయాత్ర జరుగుతుంది. ఉదయం 6.30 గంటలకు మహా గణపతి పూజ పూర్తవుతుందని ఆయన వివరించారు.

**ఖైరతాబాద్ మహా గణపతి పూజా కార్యక్రమాలు....**

ఖైరతాబాద్ మహా గణపతి పూజా కార్యక్రమాలను ఉదయం 6.30 గంటలకు పూర్తిచేసేందుకు ప్రణాళికలు రూపొందించనట్లు సిపి ఆనంద్ వెల్లడించారు. దీనిక ఉత్సవ కమిటీ సభ్యులు అంగీకరించారన్నారు. బడా గణేష్ శోభాయాత్ర నిమజ్జనాన్ని తిలకించేందుకు లక్షలాదిమంది హుసేన్ సాగర్‌కు తరలిరానున్నందున మహిళలు, పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా షీటీమ్స్ పోలీసులు మఫ్టీలో ఉంటారని ఆయన తెలిపారు. క్విక్ రెస్పాన్స్ టీంలు, డాగ్ స్క్వాడ్‌లు, యాంటీ చైన్ స్నాచింగ్ టీంలను నియమించినట్లు సీపీ తెలిపారు. సీసీ కెమరాల ద్వారా భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఐటీసెల్ అధికారులు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా 17వ తేదీ 6 గంటల నుంచి 18వ తేదీ ఉదయం 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్ తెలిపారు.

# మెట్రోలో ప్రయాణించిన మేయర్ విజయలక్ష్మి

## తొలిసారిగా ఎల్బీనగర్ స్టేషన్‌లో ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త**

మెట్రోలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రయాణించారు. ఆదివారం మూసరంబాగ్ మెట్రో స్టేషన్ నుంచి ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వరకు మేయర్ ప్రయాణించారు. గణేష్ నిమజ్జనం కోసం భక్తులకు స్వాగతం పలుకుతూ పోస్టర్ ఏర్పాటు చేయాలని మెట్రోఅధికారులు మేయర్‌ను కోరారు. నిమజ్జనం రోజు ఎక్కువ సమయం వరకు మెట్రో రైలు నడపడంతో పాటు వచ్చే భక్తులకు సరైన ఏర్పాట్లుచేయాలని మేయర్ సూచించారు. మెట్రోలో ప్రయాణం చేస్తూ ప్రయాణికులతో మాట్లాడి మెట్రో సేవలు, సౌకర్యాలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమైన వారితో మెట్రోలో కాసేపు సరదాగా గడిపారు. పిల్లల మధ్యలో కూర్చొని వారితో ముచ్చటించారు. అనంతరం ప్రజల సూచనలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని మెట్రో అధికారులకు సూచించారు. అంతకుముందు ఎల్బీనగర్ మెట్రో స్టేషన్‌లో పాలీ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులతో పాటు చుట్టుపక్కలప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. తొలిసారిగా హెల్త్ ఏటీఎం కూడా అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రకనత పరీక్షల డయాగ్నస్టిక్ సౌకర్యం, మెడికల్ షాప్, వైద్య నిపుణులు, ఫిజియోథెరఫీ, టెలీమెడిసిన్, డెంటల్ కేర్ ఇలా అన్నీ సౌకర్యాలు మెట్రో స్టేషన్‌లో ఉంటాయని వెల్లడించారు.





# ఖైరతాబాద్ గణేష్‌కు భక్తుల తాకిడి ఎఫెక్ట్...

## లక్‌డికా పూల్ పరిసరాలలో భారీగా ట్రాఫిక్ జాం

**హైదరాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహాన్ని చూసేందుకు ఆదివారం వేల సంఖ్యలో భక్తులు పోటెత్తడంతో లక్‌డికాపూల్ సహా పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ జాం ఏర్పడింది. గణేషుడిని వీక్షించేందుకు ఆదివారం చివరి రోజు అవడంతో భక్తులు భారీగా వుండడంతో కంట్రోల్ చేయడం పోలీసులకు కష్టంగా మారింది. ఇదే ప్రాంతంలో ఖైరతాబాద్ మెట్రో రైల్ స్టేషన్, రైల్వే స్టేషన్‌లు వుండడంతో రైళ్లలోనూ తరలివచ్చారు. ఎంఎంటిఎస్‌లో దూర ప్రాంతాల నుంచి తరలిరాగా మెట్రో రైల్‌లోనూ తరలివచ్చారు. ఉదయం పది గంటల నుంచే మొదలైన భక్తుల తాకిడి రాత్రి బాగా పొద్దుపోయే వరకు కొనసాగింది. దీని కారణంగా ఖైరతాబాద్ చౌరస్తా, లక్‌డికాపూల్ చౌరస్తా, టెలిఫోన్ ఎక్స్ ంజి, ఇక్బాల్ మినార్ చౌరస్తాతో పాటు ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం వుండే సమీప ప్రాంతాలైన మింట్ కాంపౌండ్ చౌరస్తా, ఐ మ్యాక్స్ చౌరస్తా, ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ చౌరస్తా, ఖైరతాబాద్ కూరగాయల మార్కెట్, వెల్‌నెస్ సెంటర్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగుతల్లి చౌరస్తా, లిబర్టి, నాంపల్లి, మోజం జాహీ మార్కెట్, అబిడ్స్ ప్రాంతాలలో వాహనాల రద్దీ ఎక్కువగా వుండడంతో ట్రాఫిక్ జాంలు ఏర్పడ్డాయి. ఈ మార్గాలలో వాహనాల రాకపోకలు సాఫీగా వెళ్లేలా చేసేందుకు పోలీసులు నానాపాట్లు పడ్డారు. బడాగణేష్ విగ్రహాన్ని చూసేందుకు వచ్చిన భక్తులు తమ వాహనాలను నిలిపేందుకు పోలీసులు ఏర్పాటుచేసిన పార్కింగ్ కేంద్రాలలో కూడా ఊహించినదానికన్నా ఎక్కువ రావడంతో చాలా మంది తమ వాహనాలను రోడ్డు పక్కన నిలిపేసి గణేషుడిని దర్శనం చేసుకున్నారు. భక్తుల వాహనాలు రోడ్ల పక్కన నిలిపి వు ండడంతో దాని ప్రభావం సాధార ణ ట్రాఫిక్ రాకపోకలపై తీవ్ర ప్ర భావం పడింది. ట్రాఫిక్ జాం కారణంగా ఈ ప్రాంతంలోని రహదారులపై ప్రయాణించిన వాహన దారులు నానా ఇబ్బందులకు గురయ్యారు.

# సస్పెన్షన్ గురైనవారికి పోస్టింగ్‌లు

**పంజగుట్ట, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):** నగర వ్యాప్తంగా ఇటీవల హోంగార్డు స్థాయి నుండి ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకు పలువురు పోలీసులు సస్పెన్షన్‌కు గురయ్యారు. విధుల్లో నిర్లక్ష్యం, సమయానికి స్టేసన్‌కు రాకపోవడంలాంటి చిన్న చిన్న కారణాలతో పలువురు అధికారులు సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. నగర పోలీసు కమిషనర్‌గా వినాయక చవితి రోజు రెండోసారి నియమించబడిన సివి ఆనంద్ ఒకవైపు వినాయక నిమజ్జన ఏర్పాట్ల విషయంలో సీరియస్‌గా పరిశీలిస్తూనే మరోవైపు మెన్ సంక్షేమంపై దృష్టిసారించారు. చిన్న చిన్న కారణాల చేత సస్పెన్షన్‌కు గురైన వారి వివరాలు తెలుసుకున్న ఆయన వారికి వెంటనే సస్పెన్షన్ ఎత్తివేసి వినాయక పర్వదినాల్లో వారి కుటుంబాల్లో వెలుగునింపారు. మొత్తం సస్పెండ్ అయిన వారిలో ఒక ఇన్‌స్పెక్టర్, ఏడుగురు ఎస్ఐలు, ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్, ఐదుగురు కానిస్టేబుళ్లు, టైపిస్ట్, ఎల్‌జీఎస్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రేపు గణనాథుడి నిమజ్జనాలు

## అర్ధరాత్రి 2 వరకు మెట్రో రైల్ సేవలు

**హైదరాబాద్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** వినాయకుడి నిమజ్జనాల నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మంగళవారం పెద్ద ఎత్తున గణపతి నిమజ్జనోత్సవం జరగనున్న నేపథ్యంలో అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో రైళ్లు నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు ఒక ప్రకటన చేసింది. మెట్రో లైన్‌లలోని ప్రతి స్టార్టింగ్ స్టేషన్ నుంచి రాత్రి ఒంటి గంటకు చివరి రైలు బయలుదేరుతుందని తెలిపింది. నిమజ్జనం ముగిసే వరకు అవసరాన్ని బట్టి అదనపు రైళ్లు నడిపిస్తామని మెట్రోరైల్ సంస్థ స్పష్టంచేసింది. అంబర్‌పేట నియోజకవర్గంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. వీధుల్లో గణపతిబప్ప మోరియా అంటూ నినాదాలు మారుమోగుతున్నాయి. ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్ గురువారం పలు వినాయక మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు జగన్ పాల్గొన్నారు.

# 20న కలెక్టరేట్లు, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి

## ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** కులగణన చేయాలని ఫీజుల బకాయిలు చెల్లించాలని ఈ నెల 20న కలెక్టరేట్లు... తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడి చేయనున్నట్లు రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం నగరంలో అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన రాష్ట్ర సంఘం కోర్‌కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పంచాయితీరాజ్, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటీసీ తదితర స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 20 శాతంకు పెంచాలని మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు రూ. 5400 చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న ఛలో కలెక్టరేట్, మండల ఆఫీసుల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా నేటికీ కులగణన చేయడంలేదన్నారు. ఎన్నికల వాగ్ధానం ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడంలేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్ధానం నెరవేర్చరా... ధిక్కరిస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎన్నికల వాగ్ధానం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం పంచాయితీరాజ్ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతంకు పెంచాలని కోరారు. రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీల గురించి అనుకూలంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీ వాగ్దానాలను అమలు చేయడంలేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 50 శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవాడానికి వీలు లేదన్నారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్‌పై పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేసిందన్నారు. అగ్రకులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులల్లో లోక్‌సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణచేసి రాష్ట్రపతి సంతకం చేశారు కాని 50 శాతం జనాభాగల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా అన్నారు. దేశంలో బీసీలకు ఇదేమి న్యాయం అన్నారు. అసెంబ్లీలో చట్టంచేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్.కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు రూ. 4500 ఉన్నాయని వీటిని చెల్లించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకుండా పోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీ యాజమాన్యం ఇవ్వడంలేదదని ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. విద్యార్థుల కోర్సు పూర్తయినా సర్టిఫికెట్లు రాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, వంశీకృష్ణ, గొరిగె మల్లేష్‌యాదవ్, ఎస్. రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# హైదరాబాద్ వార్త



# ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలు షురూ

- * పోలీసుల ఫ్లెక్సీలు.. బారికేడ్లను తొలగించిన గణేశ్ ఉత్సవ సమితి నేతలు
- * ఆందోళనతో దిగొచ్చిన అధికారులు
- * ట్యాంక్‌బండ్‌పై 12 భారీ క్రేన్లు ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త**

గణేశ్ ఉత్సవ సమితి ఆందోళనతో అధికారులు దిగొచ్చారు. ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనం చేయకూడదని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బారికేడ్లు తొలగించారు. నిమజ్జనానికి క్రేన్లు ఏర్పాటు చేశారు.

హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇటీవల జీహెచ్ఎంసి, పోలీసు అధికారులు ట్యాంక్‌బండ్‌పై గణపతుల నిమజ్జనానికి ఆంక్షలు విధిస్తూ ఫ్లెక్సీలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆదివారం గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు హుస్సేన్‌సాగర్ వద్ద నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ క్రమంలో ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బారికేడ్లను తొలగించారు. భక్తులతో కొన్ని విగ్రహాలు నిమజ్జనం చేయించారు. ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనానికి ఏర్పాట్లు చేయకపోతే సోమవారం నగర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు. కాసేపటికి అక్కడికి చేరుకున్న పోలీసులు భాగ్యనగర్ ఉత్సవసమితి తొలగించిన బారికేడ్లను మళ్లీ ఏర్పాటు చేయించారు. నిమజ్జనం కోసం అక్కడికి వచ్చిన భక్తులను మరో దగ్గరకు పంపించారు. కానీ, గణేశ్ ఉత్సవ సమితి ఆందోళనతో ఎట్టకేలకు దిగొచ్చిన అధికారులు..ట్యాంక్‌బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతించి ఏర్పాట్లు చేశారు.

**గణేష్ నిమజ్జనోత్సవానికి సర్వం సిద్ధం...**

ఈ నెల 17న జరిగే గణేష్ నిజమజ్జనోత్సవ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు జిహెచ్ఎంసి సర్వం సన్నద్ధమైంది. ఇప్పటికే అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. గతంలో ఎన్నికల ఇబ్బందులను పునరావృతం కాకుండా ఉండేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. వివిధ ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయనున్నాయి. ఇప్పటికే జిహెచ్ఎంసితో పాటు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్‌లు, సామాచార, పౌర సంబంధాలు, పోలీసు శాఖ, రవాణా, హెచ్ఎండిఎ, వాటర్‌బోర్డు, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఆర్టీసి, ఎస్‌పిడిసిఎల్, నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ, పర్యాటకతో పాటుమరికొన్ని విభాగాలతో పాటు 108 ఈఎంఆర్ఐ విభాగాల ఉన్నతాధికారుల సమన్వయంతో పనులు ఇప్పటికే పూర్తి చేశారు. నగరంలోని వివిధప్రాంతాలలో జిహెచ్ఎంసి జోన్‌లు, సర్కిళ్ల పరిధిల్లోనూ నిమజ్జనాలు జరిగే ప్రాంతాలవారీగా ఆయా విభాగాల అధికారులకు బాధ్యతలను అప్పగించారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జనాల సందర్భంగా వెలువడే వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేందుకు దారిపొడవునా దాదాపు కిలోమీటరుకు ఒక గ్రూపుచొప్పున పారిశుద్ధ్య కార్మికులతో గ్రూపులు ఏర్పాటు చేశారు. గణేష్ యాక్షన్ టీమ్స్ పేరుతో మూడు షిఫ్టుల్లో పనిచేయడం, ఒక్కో టీమ్‌లో ప్రాంతాన్ని, అవసరాన్ని బట్టి ఐదుగురు నుంచి పన్నెండు మంది వరకు కార్మికులుంటారు. దాదాపు మూడువేలమంది పారిశుద్ధ్య కార్మికులు విధుల్లో పాల్గొన్నారు.



### ఇబ్బందులు అధిగమించేందుకు
## ప్రత్యేక ఏర్పాట్లు : ఆమ్రపాలి

శోభాయాత్ర, నిమజ్జనాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. ప్రశాంతంగా నిమజ్జనోత్సవ శోభాయాత్ర సందర్భంగా జరిగే కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు భక్తులు సహకరించాలని కోరారు. మండపాల నుంచి నిమజ్జనాలు జరిగే చెరువులు, కొలనుల దాకా భక్తులకు సమస్యలు లేకుండా రహదారి మరమ్మతులు, వీధిదీపాలు, చెట్లకొమ్మల తొలగింపు తదితర పనులకు పోలీసు, జిహెచ్ఎంసి అధికారులు, విద్యుత్తు సిబ్బంది, జీవవైవిధ్య విభాగం, ఇంజనీర్ల కమిటీగా ఏర్పడి మండపాల నిర్వాహకుల సూచనల మేరకు తగిన చర్యలు చేపట్టినట్లు వివరించారు. జిహెచ్ఎంసి పరిధిలో ఎక్కడి ప్రజలు అక్కడే నిమజ్జనాలు చేసేందుకు వీలుగా 73 కొలనుల్లో నిమజ్జనాలకు ఏర్పాట్లుచేసినట్లు వివరించారు. వాటిలో జేబీ పాండ్స్, 24 పోర్టబుల్ పాండ్స్, 22 తాత్కాలిక కొలనులు, వీటితో పాటు 5 పెద్ద చెరువుల (సరూర్‌నగర్, జీడిమెట్ల, ఫాక్స్ సాగర్, బహదూర్‌పుర, మీరాలంచెరువు, కాప్రా ఊర చెరువు) వద్ద ఏర్పాటు చేసినట్లు వివరించారు. 140 స్టాటిక్ క్రేన్‌లు, 295 మొబైల్ క్రేన్‌లు సిద్ధంగా ఉంచామని, ఆయా ప్రాంతాల్లో భోన సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. వీటితోపాటు నిమజ్జనోత్సవానికి అవసరమయ్యేందుకు రూ.12,77 కోట్లతో 309 మొబైల్ టాయ్‌లెట్లు, 52,270 వీధి దీపాలు, 172 రోడ్లమరమ్మతులు, ప్యాచ్‌వర్క్‌లు, రూ.16.35కోట్లతో రవాణాకు సంబంధించిన 36 పనులు అన్ని పూర్తి అయినట్లు చెబుతున్నా కొన్ని ప్రాంతాలల్లో రోడ్లన్ని గుంతలమయంగానే కనిపిస్తున్నాయి.

**నిమజ్జనోత్సవానికి 2500 వాహనాలు**

గణపతి నిమజ్జనోత్సవాలకు 2500 వాహనాలు ఆర్టీఏ సిద్దంగా ఉంచారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి మండపాలకు అవసరమైన వాహనాలను అందించేందుకు రవాణా అధికారులు ఏర్పాట్లు చేశారు. గ్రేటర్‌లోని వివిధ ప్రాంతాలకుచెందిన మండపాల నిర్వాహకుల నుంచే వచ్చే డిమాండ్‌కు అనుగుణంగా వాహనాలను ఇవ్వనున్నారు. ఇందుకోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. కాగా సోమవారం వాహనాలను అందుబాటులోకి తేనున్నారు. కాగా నిమజ్జనోత్సవం జరిగే సమయంలో మండపాల నిర్వాహకులకు అందించేందుకు గ్రేటర్ పరిధిలో 12 కేంద్రాలను గుర్తించారు ఈ కేంద్రాల నుంచి మండపాలకు వాహనాలను తీసుకెళ్ళవచ్చు. నెక్లెస్ రోడ్డు, మేడ్చల్, టోలీచౌకి, జూపార్కు, మలక్‌పేట, కర్మన్‌ఘాట్, నాగోల్, గచ్చిభౌలి, మన్నెగూడ, పటాన్‌చెరు, వనస్థలిపురం, ఆటోనగర్ ప్రాంతాల నుంచి వాహనాలను మండపాలకు తరలించనున్నారు. మరోవైపు వాహనాలకు చెల్లించాల్సిన అద్దెలను ఆర్టీఏ అధికారులు ఖరారు చేశారు.

# ఎస్ఆర్‌నగర్‌లో కారు బీభత్సం

## షాపులోకి దూసుకెళ్లి కారు

**సంజీవరెడ్డినగర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు సమీపంలో ఓ కారు అదుపుతప్పి భీభత్సం సృష్టించింది. ఒక షాపులోకి దూసుకువెళ్ళడంతో పలు వాహనాలు ద్వసం అయ్యాయి. ఎస్ఆర్‌నగర్ ఎన్స్‌పెక్టర్ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో టీఎస్ 08హెచ్‌జెడ్4143 నెంబర్ గల వాహనంను రవి అనే వ్యక్తి మద్యం సేవించి వాహనంని డ్రైవింగ్ చేస్తూ ప్యూర్ అండ్ నాచురల్ వెజిటెబుల్ షాపు దగ్గర మద్యం మత్తులో అదుపు తప్పి పార్కు చేసిన 3 ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేసుకుంటు షాపులోకి దూసుకెళ్ళింది. ఈమేరకు డ్రైవింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.



దుకాణంలోకి దూసుకెళ్లిన కారు

# రాయదుర్గంలో ఘోర రోడ్డు ప్రమాదం

## బైక్‌ను తప్పించబోయి కారును ఢీకొట్టిన ఆటో... మహిళ మృతి.. మరో నలుగురికి తీవ్ర గాయాలు

**గచ్చిబౌలి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త**

ఐటి కారిడార్ పరిధిలోని రాయదుర్గంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అతివేగంగా వచ్చిన ఆటో ముందున్న బైక్‌ను తప్పించబోయి అదుపుతప్పి పార్కు చేసి ఉంచిన కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఒక మహిళ మ ృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. వీరితోపాటు మరో ఇద్దరు గాయపడగా, పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నారు. రాయదుర్గం పోలీసుల కథనం ప్రకారం... చత్తీస్‌ఘడ్ రాష్ట్రం చంపాజాగీర్ సరాస్‌దోల్‌కు చెందిన రత్నాభాయ్(38), భర్త తులసీరామ్(48), కుమార్తె దుర్గేశ్వరి(25)తో కలిసి నగరానికి వచ్చి ఫిలింనగర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నివాసం ఉంటున్నారు. అందరూ రాయదుర్గంలోని పిడబ్ల్యుసిలో హౌజ్‌కీపింగ్ పనిచేస్తున్నారు. వీరంతా ఆదివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో రాయదుర్గంలోని పనిచేస్తున్న ప్రదేశానికి వచ్చేందుకు టోలిచౌకీలో రాజు అనే వ్యక్తి ఆటో ఎక్కారు. వీరితో పాటు ఆటోలో షేక్‌పేటకు చెందిన చంద్రకళ(15) సైతం ఉంది. ఉదయం పూట ట్రాఫిక్ రద్దీ లేకపోవడంతో ఆటో అతివేగం మీద ఉంది. రాయదుర్గంలోని మల్కం చెరువు సమీపంలోకి వచ్చిన తరువాత ఫ్లైఓవర్ మీద నుంచి ద్విచక్రవాహనం హోండా యాక్టివా మీద వస్తున్న మహ్మద్ షకీల్(56) ఆటో ఢీకొట్టింది. కాగా ద్విచక్రవాహనాన్ని తప్పించేందుకు ఆటో డ్రైవర్ చూడగా, మితిమీరిన వేగంతో ఉండడంతో అదుపుతప్పిన ఆటో పక్కనే పార్క్ చేసి ఉంచిన ఓ జైలో కారును ఢీకొట్టింది. మితిమీరిన వేగంతో ఉండడంతో కారును ఢీకొట్టిన అనంతరం ఆటో పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో రత్నాభాయ్, భర్త తులసీరామ్, కుమార్తె దుర్గేశ్వరి, మరో ప్రయాణికురాలు చంద్రకళ, ద్విచక్రవాహనదారుడు మహ్మద్ షకీల్ గాయపడ్డారు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా, రత్నాభాయి మ ృతిచెందింది. తులసీరామ్, దుర్గేశ్వరీ, చంద్రకళ, మహ్మద్ షకీల్ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమేరకు రాయదుర్గం పోలీసులు రత్నాభాయి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



మ ృతిచెందిన రత్నాభాయి(ఫైల్‌ఫోటో)


గణేష్ మండపాల్లో పూజలు చేస్తున్న జంపన ప్రతాప్ తదితరులు

## గణేష్ మండపాల్లో పూజలు చేసిన జంపన

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి సౌజన్య కాలనీ,మర్రి రామ్ రెడ్డి కాలనీ, రాజదాని కాలనీ, నూతన్ కాలనీ పరిసర ప్రాంతాల్లోని గణేష్ మండపాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.అర్.అనుసుపత్రి ఎండి నంద కిషోర్, నాయకులు మల్యాద్రి, నరేందర్ రెడ్డి, నరి ్సంగ్‌రావ్, ససంపత్ రెడ్డి, మాధవి, నాగేశ్వర్‌రావ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ శంకర్‌యాదవ్ పూజలు


కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్‌ను సన్మానించిన నిర్వాహకులు

**బేగంబజార్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** గోషామహల్ నియోజక వర్గంలోని నెలకొల్పిన మండపాల్లో జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ ప్రత్యేక పూజలను చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలన్నారు.నిమజ్జనోత్సవం ప్రధాన రహదారులలో ఊరేగింపుకు ఇబ్బందులు కలుగుకుండా పనులను చేయిస్తున్నట్లు చెప్పారు.

## కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్‌కు సన్మానం


కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్‌కు సన్మానిస్తున్న దృశ్యం

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబర్ 15ప్రభాతవార్త:** పురానాపుల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాలకు డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## చెరువు గణనాధుడిని దర్శించుకున్న కార్పొరేటర్

**నాచారం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** నాచారం డివిజన్ హెచ్ఎంటీ చెరువు ప్రాంతంలో గుడిసెవాసులు ఏర్పాటు చేసిన గణనాధుడిని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయిజన్‌శేఖర్, సాయిచంద్రశేఖర్, గద్ద యుగంధర్, కట్టబుచ్చన్నగౌడ్, సుగుణాకర్ రావు, హరిప్రసాద్ పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్


గణనాధుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నాచారం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణనాధులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ దర్శించుకొని పూజలు చేశారు. సూర్యనగర్, బ్యాంక్ కాలనీ తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన గణేష్ మండపాలను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండపనిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఆందోళనబాట పట్టనున్న గురుకుల ఉపాధ్యాయులు

**ఎల్‌బి నగర్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** అయిదు సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గురుకుల విద్యాలయాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురుకుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో దశల వారీగా చేపట్టే ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని గురుకుల విద్యా జెఏసి నాయకులు కోరారు. ఈ నెల 17, 18వ తేదీలలో నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరు కావాలని, 19వ తేదీన ఉపాధ్యాయులు సంతకాలతో ప్రిన్సిపాల్స్ ద్వారా సెక్రటరీకి లేఖలు సమర్పించాలని, 28వ తేదీన పెన్‌డౌన్, చాక్ ద్వారా విధులను బహిష్కరించాలని వారు కోరారు. గురుకులాల ప్రారంభ వేళలను ఉదయం 9 గంటలకు మార్చాలని, జిఓ 317 అలకేషన్‌లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపాలని, జిఓ 317 బాధితులకు న్యాయంచేయాలని, అన్ని గురుకులాల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని, స్వంత భవనాల నిర్మాణం చేపటాలని, విధ్యార్థుల డైట్ ఛార్జిలను పెంచాలని, గురుకులాల ఉపాధ్యాయులు, సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, భోదనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని, నైట్ స్టే నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, రాబోయే పిఆర్‌సిలో గురుకుల ఉపాధ్యాయులకు కనీసం రెండు స్టేజిల అదనపు స్కేల్స్‌ను ఇవ్వాలని, అన్ని గురుకులాలకు కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, అన్ని సొసైటీల ఉపాధ్యాయులకు ఏకరూప సర్వీసు నిబంధనలు ఏర్పాటు చేయాలని, గురుకులాల్లో 70:30 ప్రమోషన్స్ ఇవ్వాలని జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. జెఏసి చేపట్టే కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేయాలని తెలంగాణ సోషల్ వేల్ఫేర్ రెసిడెన్షియల్ టీచర్స్ అండ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.బాలరాజు కోరారు.

## గణపతి మంటపాన్ని దర్శించుకున్న బిఆర్ఎస్ నేతలు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:**
గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్‌లో దీప్‌కళా ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్టీ.అశోక్, ఎస్టీ.ప్రేమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని బిఆర్ఎస్ సీనియర్ నేత ముఠానరేశ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 47 సంవత్సరాలుగా ఏర్పాటు చేసిన ఈ మంటపం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు హేమంత్, రాజా,మణి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌బిసినగర్ లో కాలిపోయిన విద్యుత్ వైరు

### విద్యుత్ అధికారులకు సమాచారం అందజేసి సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

**బేగంపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** విద్యుత్ స్తంభాల నుంచి ఇళ్లలోకి వేసుకున్న వైరు కాలిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెల్సుకున్న సనత్‌నగర్ నియోజకవర్గం బేగంపేట డివిజన్ కాంగ్రెస్ నేతలు సనత్‌నగర్ నియోజకవర్గం బీ బ్లాక్ మాజీ అధ్యక్షుడు షేక్ గౌస్ ఆధ్వర్యంలో ఎన్ బీ టీ నగర్ రైలు పట్టాల సమీపంలో నివసిస్తున్న గుడిసె వాసుల వద్దకు చేరుకుని వారి సమస్యను తెల్సుకుని వెంటనే సమాచారాన్ని బేగంపేట విద్యుత్ శాఖ ఏ ఈ మధుసూధన్ దృష్టికి తీసికెళ్లారు.స్పందించిన ఏ ఈ వెంటనే సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపించి సమస్యను పరిష్కరించారు.అదే ప్రాంతంలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్న విషయాన్ని గమనించి వెంటనే వాటర్ వర్క్స్ శాఖ దృష్టికి తీసికెళ్లారు.వెంటనే పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా షేక్ గౌస్, అభిషేక్ అడపాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ ఒకటొకటిగా అమలు చేస్తుందన్నారు.సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనీఫ్‌ఖాన్,నసీరుద్దీన్ (అడ్డూ), బబ్లూ, సాయి తదితరులు పాల్గొన్నారు.


సమస్యను సిబ్బందికి వివరిస్తున్న షేక్ గౌస్, యువనాయకులు అభిషేక్ అడపా తదితరులు


సికింద్రాబాద్ గణేష్ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

## విఘ్నేశ్వరున్ని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరతాయి : ఎంపి ఈటెల

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** విఘ్నేశ్వరుడిని వేడుకుంటే కోరుకున్న కోర ్కలు నెరవేరుతాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలోన గణేష్ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రాలతో ఆశీర్వచనం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, ఆలయ ఈఓ వినోద్‌రెడ్డి, మాజీ కో-ఆప ్షన్ మెంబర్ నరి ్సంహాముదిరాజ్, మహంకాళి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్, బిజెపి నాయకులు పరశరాములు, వీరవర్ధన్ గౌడ్, మనోజ్ గౌడ్, కొంతం నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌కు తరలివెళ్లిన ఎమ్మెల్యే శ్రీగణేష్


గాంధీ భవన్‌కు తరలివెళ్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కాంగ్రెస్ నాయకులు

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా మహేశ్‌కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర ్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో ఆదివారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి బారీ ఊరేగింపుతో తరలివెళ్లి టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన సంతోష్ యాదవ్, ముపి ్పడి మధుకర్,సంకి రవిందర్ బాబు, సదానంద్ గౌడ్, బల్వంత్ రెడ్డి, డి.బాబురావ్, ఎస్.వెంకటేశ్,రవి, శ్రీరామ్ ఆనంద్, రేపాల వెంకటేశ్వర్లు, తేజ్‌పాల్, మక ్కల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులపైనే ఉందని, ఎమ్మెల్సీ, టిపిసిసి నూతన అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ కోరారు. కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నేత, క్రిస్టియన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసి మహేష్ కుమార్‌గౌడ్‌ను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామన్‌గౌడ్, పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పది సంవత్సరాల విరామం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు.

## త్యాగరాయగానసభలో 'అక్కినేని అభిమానుల పండుగ'

**చిక్కడపల్లి, సెప్టెంబరు 15ప్రభాతవార్త:** అభినందన సాంస్కృతిక సాంఘిక సేవా సంస్థ, సంగమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు శతజయంతి ముగింపు సందర్భంగా 'అక్కినేని అభిమానుల పండుగ' కార్యక్రమం 19న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత్రి డాక్టర్ ఇ.భవానీ, సంజయ్ కిషోర్ వివరించారు. తిరుమల బ్యాంక్ నంగునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ హాజరయ్యే ఈ కార్యక్రమంలో ప్రముఖ నటీమణి, శాస్త్రీయ నృత్యకళాకారిణి మంజుభార్గవి, ప్రముఖ దర్శకులు రేలంగి నర్సింహారావు, సిల్‌వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు, విశిష్ట ఎస్టేట్స్ అధినేత ఆర్.వెంకటేశ్వరరావు, ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.వి.కృష్ణకుమారి, 'శ్రమశక్తి' అవార్డుగ్రహీత పొన్నాడ మోహనరావు తదితరులు పాల్గొంటారు. అక్కినేని సినిమా సన్నివేశాల వీడియో క్లిప్పింగ్‌ల ప్రదర్శన, అక్కినేని క్విజ్ ఉంటుందని వివరించారు. 'లలిత గాన తిలక' సంయుక్త బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు, గాయనీ గాయకులు బాలకామేశ్వరరావు, నందూరి లక్ష్మణ్, సంయుక్త, శశివదన నిర్వహణలో అక్కినేని సినీ గీతమాలిక ఉంటుందని వెల్లడించారు.

## గణపతి మంటపాన్ని దర్శించుకున్న పోలీసు ఉన్నతాధికారులు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:**
అడిక్‌మెట్ డివిజన్‌లో గణేష్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు నేతా శ్రీనివాస్, నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మంటపాన్ని ఈస్ట్‌జోన్ అదనపు డీసీపీ నర్సయ్య, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ జనసమితి గ్రేటర్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య, నల్లకుంట సిఐ జగదీశ్ తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలను సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు సిరిగిరి శ్యామ్, కల్పగోపి, నాయిని దేవేందర్ రెడ్డి, నాయిని సాత్విక్‌రెడ్డి, నాయిని సాన్వీరెడ్డి, రాజేశ్, సోను, రింకు సింగ్, యాది, లక్ష్మణ్‌గౌడ్, ప్రశాంత్, టిల్లు, సంపత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


గణపతి మంటపాన్ని దర్శించుకున్న అదనపు డిసిపి నర్సయ్య తదితరులు


పాల్గొన్న డైరెక్టర్ నాగరాజు,ప్రిన్సిపాల్ హనుమంత్,కోఆర్డినేటర్ వి.పర్వతాలు

## ఘనంగా అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం

**మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** అశ్రిత్ హోంలో ఆదివారం ఘనంగా అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన అశ్రిత్ హోం డైరెక్టర్ నాగరాజు, ప్రిన్సిపాల్ హనుమంత్‌లు ప్రజా స్వామ్య విలువలు, సమానత్వం సౌభ్రాతృత్వం గురించి పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో డి.వైష్ణవి, శివలీల, భూమిక, కోఆర్డినేటర్ వి.పర్వతాలుతో పాటు అశ్రిత్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం


బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు పాశం సురేందర్, చేతన్ సూరి, ఎం.కుమార్ తదితరులు

**చార్మినార్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్, సీనియర్ నాయకులు ఎం.కుమార్,చేతన్ సూరిలు అన్నారు.చార్మినార్ నియోజకవర్గం రాంబక్ష బండలో ఆదివారం జరిగిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత బస్తీలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తున్నదని తెలిపారు.సీనియర్ బిజెపి నాయకులు చీలం పల్లి పెంటప్ప, దేవిసింగ్, చేతన్ సూరితో పాటు పలువురు బిజెపి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### -రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్


లక్ష్మీగణపతి దేవాలయాన్ని దర్శించుకున్న లక్ష్మణ్, పావనీవినయకుమార్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:**
గణపతి నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. గణపతినవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువనేత కోవా రాహుల్, ఆలయం ఈవో లక్ష్మారెడ్డి, బిజెపి ముషీరాబాద్ నియోజకవర్గ బిజెపి కంటెస్టెడ్ అభ్యర్థి పూస రాజు, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్, నేతలు ఉమేశ్, సురేశ్, సాయికుమార్ పాల్గొన్నారు.

## కుటుంబ సమస్యలతో వృద్ధుడి ఆత్మహత్య

**ఉప్పల్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వృద్ధుడు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ శారదనగర్‌లో నివసించే వరగంటి శ్రీనివాస్‌గౌడ్ (77) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయితే అతని కుమారుడు ఉద్యోగం నిమిత్తం నగరంలోని కొండాపూర్‌లో ఉంటున్నాడని తెలిపారు. అయితే గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్‌గౌడ్ అర్ధరాత్రి ఇంట్లో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : MEDCHAL.**
**O.S. No. 801 of 2022**

Between:
**Rohit Mehta** ...Plaintiff
AND
**T. Madhavarao and Another** ...Defendants

To,
**D-1,**
**D. Madhav Rao,** S/o. T. Malyadri, Aged about 42 years, Occ: Business, R/o. Plot No. 11, Lakshmi Ganapathi Nagar, DommaraPochampally Village, Quthbullapur Mandal, Ranga Reddy District.

Please take notice that the Plaintiff herein has filed the captioned suit for declaration and recovery of possession numbered as O.S. No.801 of 2022 on the file of Hon'ble II ADDL District judge Medchal-Malkajgiri District, AT: Medchal It is stated that the notices sent to the abovementioned Defendants were returned. The Hon'ble Court, vide Order dated 20.08.2024, permitted the Plaintiff to take out notices by way of substitute service i.e., issue a paper publication. The subject matter stands posted on **03-10-2024,** You may enter your appearance either in person or through a counsel on the said date, as otherwise the matter will be decided on merits setting you ex-parte.

**M.V. PRATAP KUMAR**
**Advocate**
**Address:** Office at: 3rd Floor, Iktara Building Plot No.10 & 11, Guttala Begumpet Kavuri Hills, Madhapur, Hyderabad-500033.



కంటోన్మెంట్ 1వ వార్డు గణేష్ మండపాలో ్ల పూజలు చేస్తున్న కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు


ప్రకాశంనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద భక్తులు


**బేగంపేట, సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** మణికొండ మున్సిపల్ పరిధిలోని చిత్రపురికాలనీ, అల్కాపూర్, హుడా కాలనీ, శివపురికాలనీలలో ఏకదంతుడి ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి, బిజేపీ నేత అంజన్‌కుమార్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చూర్మన్ నరేందర్‌రెడ్డి, బీరప్ప తదితరులు


పుప్పాలగూడలో జరిగిన మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకుడు బషీర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, నాయకులు బుద్ధోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్ తదితరులు.

## ఫిలింనగర్ గణపతి లడ్డూని దక్కించుకున్న సినీ నిర్మాత

**పంజగుట్ట, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):** ప్రముఖ నిర్మాత కొండేటి సురేష్ గణపతి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఫిలింనగర్ దైవ సన్నిధానంలో శనివారం నిర్వహించిన గణనాధుని లడ్డూ వేలంలో పాల్గొన్న ఆయన 19 వేలకు లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదిరోజులపాటు గణపతి చేతిలో పూజలందుకున్న లడ్డూ తనకు దక్కడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, ఆలయ కోశాధికారి కాజా సూర్యనారాయణ పాల్గొన్నారు.

## అన్నిదానాల్లోకన్నా అన్నదానం గొప్పది : సర్వే

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** ఆకలి మంటలతో అలమటిస్తున్న పేదలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్య నారాయణ, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ అన్నారు. గణేష్ నవరాత్రి వేడుకలో ్ల భాగంగా ఆదివారం మహేంద్రహిల్స్‌లో నిర్వహించిన గణేష్ మండపాల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.


పేదలకు అన్నదానం చేస్తున్న మాజీ కేంద్ర మంత్రి సర్వే తదితరులు


**Jaahir Pragatan**
Date: - 12-09-2024

The public is hereby informed that in **Survey No. 13/1, Shahnoorwadi** area of Taluka and District of **Chhatrapati Sambhajinagar,** account holder **Mr. Anandjeet Singh Amar Singh Azad** has expired and his heirs have requested the notation of heirship as of date **06-09-2024.**
As per above, the deceased has the following heirs

| Sr. No. | Name | Age (Years) | Relationship with the Decease |
|---|---|---|---|
| 1 | Bhalinder Singh Anandjeet Singh Azad | 42 | Son |
| 2 | Parvinder Singh Anandjeet Singh Azad | 39 | Son |
| 3 | Hazuriya Harvinder Kaur Kirpal Singh | 47 | Daughter |
| 4 | Riteendar Kaur Saandhu | 44 | Daughter |

Apart from people mentioned above, if anyone wants to object to this claim of heirship, they have 15 days from today to file an objection in written, with legal proof, at Talathi Office **Osmanpura, Chh. Sambhajinagar,** barring which it will be assumed that nobody has any objections and the proceedings will be filed with this assumption.
This Jaahir Pragatan has been published on date: 12-09-2024
Jaahir Pragatan published by
Talathi Office: - Osmanpura
Taluka and District: - Chhatrapati Sambhajinagar, Maharashtra

**Jaahir Pragatan**
Date: - 12-09-2024

The public is hereby informed that in **Survey No. 13/1, Shahnoorwadi** area of Taluka and District of **Chhatrapati Sambhajinagar,** account holder **Mrs. Avatarkaur Kisan Singh** has expired and her heirs have requested the notation of heirship as of date **06-09-2024.**
As per above, the deceased has the following heirs

| Sr. No. | Name | Age (Years) | Relationship with the Decease |
|---|---|---|---|
| 1 | Anupkaur Gulab Singh Kandharwale | 65 | Daughter |
| 2 | Gurbir Singh Kisan Singh Chahal | 63 | Son |
| 3 | Tejinderkaur Mahindrapal Singh Sabharwal | 61 | Daughter |
| 4 | Jitendra Singh Kisan Singh Chahal | 54 | Son |

Apart from people mentioned above, if anyone wants to object to this claim of heirship, they have 15 days from today to file an objection in written, with legal proof, at Talathi Office **Osmanpura, Chh. Sambhajinagar,** barring which it will be assumed that nobody has any objections and the proceedings will be filed with this assumption.
This Jaahir Pragatan has been published on date: 12-09-2024
Jaahir Pragatan published by
Talathi Office: - Osmanpura
Taluka and District: - Chhatrapati Sambhajinagar, Maharashtra

**Jaahir Pragatan**
Date: - 12-09-2024

The public is hereby informed that in **Survey No. 13/1, Shahnoorwadi** area of Taluka and District of **Chhatrapati Sambhajinagar,** account holder **Mrs. Pratapkaur Heera Singh** has expired and her heirs have requested the notation of heirship as of date **06-09-2024.**
As per above, the deceased has the following heirs

| Sr. No. | Name | Age (Years) | Relationship with the Decease |
|---|---|---|---|
| 1 | Inderpal Singh Heera Singh | 60 | Son |
| 2 | Balbir Singh Heera Singh | 57 | Son |
| 3 | Gurmeet Singh Heera Singh | 50 | Son |
| 4 | Kamaljeet Singh Harvinder Singh Neb | 30 | Grandson |
| 5 | Puneet Singh Harvinder Singh Neb | 29 | Grandson |
| 6 | Deepraj Singh Harvinder Singh Neb | 25 | Grandson |

Apart from people mentioned above, if anyone wants to object to this claim of heirship, they have 15 days from today to file an objection in written, with legal proof, at Talathi Office **Osmanpura, Chh. Sambhajinagar,** barring which it will be assumed that nobody has any objections and the proceedings will be filed with this assumption.
This Jaahir Pragatan has been published on date: 12-09-2024
Jaahir Pragatan published by
Talathi Office: - Osmanpura
Taluka and District: - Chhatrapati Sambhajinagar, Maharashtra

## నచిలీ విత్తనాలతో పంటనష్టం.. ఆందోళనలో రైతు

**నవాబుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** వ్యవసాయమే పరమవదిగా ఆరుగాలం శ్రమించి వ్యవసాయమే జీవనాదారంగా జీవిస్తున్న సగటు రైతులకు వివిధ రూపాల్లో నష్టం జరుగుతూనే ఉన్నది. దీంతో రైతులు ఎప్పటికప్పుడు దేవునిమీద భారం వేసి కాలం వెళ్ళదీస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మండల పరిదిలోని చిట్టిగిద్ద గ్రామానికి చెందిన బక్కని నరసింహులు పంటనే నమ్ముకున్న ఆయన ఈ ఖరీఫ్ పంటగా ఎకరం పొలంలో 858 సీపీ రకంమొక్కజోన్న పంటను సాగు చేశారు. అయితే విత్తనం సమస్యతో పంట ఆశించిన విధంగా లేదు. మెక్కలు గిడసబారి కంకులు రాకపోవడంతోఆందోళన చెందిన ఆయన తాను విత్తనాలు కొనుగోలు చేసిన సదరు డీలరును సంప్రదించగా వారు అందుకు భాధ్యత వహించలేదు. విత్తనం నకిలికావడంతోనే పంట సరిగా రాలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తగిన నష్టపరిహారం అందించే విధంగాచూడాలని కోరారు. లేనిపక్షంలో అప్పుల పాలుకాక తప్పదని అన్నారు. రైతులను మోసం చేస్తున్న ఈలాంటి నకిలి విత్తనాల కంపనీలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఏఐటియూసి కౌన్సిల్‌సమావేశాలు విజయవంతం చేయాలి

**జిల్లా అధ్యక్షుడు రామస్వామి**



**మొయినాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** రంగారెడ్డిజిల్లా తుక్కుడూడలో సెప్టెంబర్ 23, 24 తేదిల్లో జరిటువంటి ఏ.ఐ.టి.యూ.సి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని ఏ.ఐ.టి.యూ.సి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, సిపిఐ జిల్లా అద్యక్షుడు కె.రామ స్వామి, జిల్లా కార్యాదర్శి వడ్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు, ఈ నెల 23, 24, తేదిల్లో జరిగెటువంటి రాష్ట్ర కౌన్సిల్ సమావే శాలను విజయవంత చేయాలని ఆదివారం మొయినాబాద్ మండల చౌరస్తాలో కార్మికులతో కలిసి గోడ పోస్టర్‌ను పార్టీ జిల్లా, మండల నాయకులతో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా జిల్లా అద్యక్షుడు రామస్వామి మాట్లాడుతూ తక్కుగూడలో జరిగెటువంటి రాష్ట్ర కౌన్సిల్ సామావేశాలను విజయవంత చేయాలని కార్మికులు, కర్షకులు, ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగెటువంటి కౌన్సిల్ సమావేశాలు రెండు రోజుల పాటు నిర్వహించ బడుతున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ సమావేశాలు నిర్వహిస్తామని మొదటి రోజు సెమినార్, ఉంటుందని, రెండోరోజు ప్రో.నాగేశ్వర్‌రావు హాజరవుతున్నారు, సిపిఐ మండల కార్యాదర్శి కె.శ్రీనివాస్, జిల్లా భవన నిర్మాన రంగం ఉపాధ్యాక్షులు బి.ప్రభాకర్ దర్శన్ యాదయ్య, లక్ష్మణ్ తధితరులు పాల్గోన్నారు,

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**కేశంపేట, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన దిద్దెల జంగయ్య శనివారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయం పిఏసిఎస్ ఛైర్మన్ పి అంజిరెడ్డి ద్వారా తెలుసుకున్న షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కల లక్ష్మినారాయణగౌడ్ ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల శ్రీనివాస్‌రెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎం రాఘవేందర్ పాపయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

**జడ్పిటిసి విశాలశ్రవణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ..**

**కేశంపేట, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని కోనాయపల్లి గ్రామ పంచాయతీకి చెందిన లచ్చునాయక్ తండాలో వంకు డావత్ రూప్ల నాయక్ ఆకస్మికంగా మృతి చెందాడు. కోనాయిపల్లి గ్రామానికి చెందిన కా ంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తాజా మాజీ జడ్పిటిసి విశాలా శ్రవణ్‌రెడ్డి మృతుడు రూపుల నాయక్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆదివారం 5000వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి కా ంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అద్యక్షుడు చొప్పరి జంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాగ సురేష్ ఎండి అకీమ్ హరీష్‌రెడ్డి లక్ష్మయ్య హనుమంతు నాయక్ ఎస్ వెంకటేష్ గోప్యనాయక్ పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగి ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**లడ్డును కైవసం చేసుకున్న రాములు నాయక్**



సిడి తండాలో లడ్డు కైవసం చేసుకున్న రాములునాయక్

**నందిగామ, సెప్టెంబరు 15,ప్రభాతవార్త** విఘ్నాలు తొలగి ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాములు నాయక్ గణపతిని కోరుకున్నారు. ఆదివారం నందిగామ మండలం సిడి తండాలో నెలకొల్పిన వినాయకుని లడ్డును వేలంపాటలో సిడితండాకు చెందిన పాత్లావత్ రాములు నాయక్ రూ.2 లక్షలా 51వేలకు కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే వినాయకుడికి కృప ప్రజలందరిపై ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని పశుసంపద వృద్ధి చెందాలని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరుకున్నట్టు పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడు మృతి

**దుబ్బాక, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు బాలుడు చెరువులో పడి మృతి చెందిన సంఘటన దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బండి నవీన భర్త యాదగిరిలు కొమురవెల్లి మండలంలోని గౌరాయిపల్లి గ్రామానికి చెందిన వారు. నవీన తల్లి గారి స్వగ్రామం అప్పనపల్లి, తల్లి గారి ఇంటి పండగ నిమ్మితం తమ భర్త, కుమారులతో కలసి అప్పనపల్లి గ్రామానికి గత రెండు రోజుల క్రితం రావడం జరిగింది. గ్రామంలో ఉన్న చెరువు వద్దకు తమ కుటుంబ సభ్యులైన అమమ్మ, అత్తలతో కలిసి సాయి(7) కూడా వెళ్లాడూ. అమమ్మ, అత్తలు సాయికి స్నానం చేయించి ఆడుకొమ్మని చెరువు గట్టుపైకి పంపించారు. అమమ్మ, అత్తలు కలసి బట్టలు ఉతుకుతుండగా సాయి ఆడుకుంటు ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి మృతి చెందడం జరిగిందని తెలిపారు. మృతి చెందిన సాయి తల్లినవీన ఫిర్యాదు మేరకు తమ కుమారుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందడం జరిగిందని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టడం జరిగిందని దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపారు.

**వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే**

**అమీన్‌పూర్, సెప్టెంబర్15 ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భారతి నగర్, రామచంద్రాపురం, అమీన్‌పూర్ మున్సిపాలిటీ, పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మడపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమాలను



ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ విద్యార్థులు సమాజ ప్రగతి కొరకు కృషి చేయాలి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాత వార్త:** ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు సమాజ ప్రగతి కొరకు పనిచేయాలని నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలల వ్యవస్థాపకుడు కళాశాల కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కాచవాని సింగారంలోని నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల కార్యదర్శి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యలో బాషా ముఖ్యమని అన్నారు. ఇంజినీరింగ్ అంకితభావంతో పనిచేసి సమాజ ప్రగతికి దోహదపడాలని అన్నారు. జెఎన్‌టీయూహెచ్ ప్రొఫెసర్ ఎన్ఎంఆర్ఈసీ కౌన్సిల్ సభ్యుడు ఎల్. ప్రతాప రెడ్డి పాల్గొని గ్రాడ్యుయేషన్ పొందిన విద్యార్థులను అభినందించారు. గ్రాడ్యుయేషన్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులను నల్లమల్లారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్‌పర్సన్ కేతిరెడ్డి సంధ్యావళి, స్కూల్ డైరక్టర్ డాక్టర్ స్నేహ నల్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎన్.వి. రమేశ్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ టీవీ.ఎస్ఎం. ఆర్.భూషణ్, కళాశాల ఆయా విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

**ఘనంగా ఓరియేంటేషన్ డే వేడుకలు**

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాత వార్త:** మంచి నడవడికతో కూడిన పౌరులను సమాజానికి ఆందించడమే తమ లక్ష్యమని శ్రీ నిధి యూనివర్శిటీ ఛాన్సలర్ కేటీ.మహీ అన్నారు. పోచారం మున్సిపల్ యంనంపేట్‌లోని శ్రీనిధి యూనివర్శిటీలో ఇంజినీరింగ్ దినోత్సవం సందర్భంగా ఓరియేటేంషన్ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్శిటీ ఛాన్సలర్ కేటీ. మహీతో పాటు శ్రీధర్‌రావు సిద్ధు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ ఛాన్సలర్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో ఉత్తమ ఇంజినీర్లను రూపొందించి సమాజానికి ఆందిస్తామని అన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, పెద్దల పట్ల విధేయతతో కూడిన పౌరులను సమాజానికి అందిస్తామని ఆ దిశగా యూనివర్శిటీ కృషి చేస్తుందని అన్నారు. యూనివర్శిటీ అధ్యక్షుడు కె.అభిజిత్ రావు, ప్రొ. ఛాన్సలర్ పి. నర్సింహరెడ్డి, యూనివర్శిటీ అధ్యాపక బృందం, విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి ఉప్పల వెంకటేష్ రూ.2 లక్షల నిధులు



**తలకొండపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాత వార్త:** తలకొండపల్లి మండలంలోని పెద్దూర్ తాండ గ్రామపంచాయతీలో తాగునీటి సమస్య ఉండడంతో తండా ప్రజల ఇబ్బందులను గురించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ తాగునీటి సమస్య గురించి వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆయన స్పందించి తాగునీటి కోసం బోరు మరియు మోటార్ కోసం జడ్పిటిసి నిధులనుంచి రెండు లక్షల రూపాయలు మంజురు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ (పెద్దూరు) మాజీ ఎంపిటిసి మూడవత్ రఘు నాయక్ మరియు మాజీ సర్పంచ్ మూడవత్ స క్రి కిషన్ మాజీ వార్డు మెంబర్లు కేతావత్ శ్రీను మరియు మూడవత్ రవి మరియు గ్రామ నాయకులు టిక్యి మోత్యి కిషన్ జాను బాలు రవితావుబీల్యిరవి గ్రామ యువ నాయకులు కేతావత్ సాయికుమార్ పాల్గొన్నారు.

## సామూహిక సేవల ద్వారా ఏకత్వం, సహకారం పెంపొందించాలి

**కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్**



ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు

**కొత్తూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలికలోని భవాని నగర్ కాలనీలో ఆదర్శయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్ హాజరై గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరిని ఆదర్శ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం గణపతి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కౌన్సిలర్ హేమదేవేందర్ ముదిరాజ్, జె.సుదర్శన్‌గౌడ్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...విధమైన సామూహిక కార్యక్రమాలు చేపట్టడం వల్ల ప్రజల మధ్య ఏకత్వాన్ని, సహకారాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. గణపతి ఉత్సవాల సమయంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం మానవతా విలువలను బలపరిచే మంచి అవకాశమన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం మానవతా విలువలను బలపరిచే అవకాశం అన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ సురేష్, ఎల్ఐసీ శేఖర్, అనిల్, వేణుగోపాల్, జీవన్, దర్శన్, వి.శివ, దర్శన్, రాము, శేషగిరిరావు, బాలు, రవి, వెంకటేశ్, యూత్ సభ్యులు వీరమోని నరసింహముదిరాజ్, ఎం.శ్రీను, వినయ్‌చారి, శివగౌడ్, ఇమ్రాన్, అవినాష్, అఖిలేష్‌గౌడ్, ఎం.నాని, రఘు తదితరులు ఉన్నారు.

## శ్రీధర్‌గౌడ్ సేవలను స్మరించుకున్న నాయకులు



శ్రీధర్‌గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

**కొత్తూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన కడెంపల్లి శ్రీధర్‌గౌడ్ దశదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి, కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో కడెంపల్లి శ్రీధర్‌గౌడ్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... కడెంపల్లి శ్రీదర్‌గౌడ్ కుటుంబానికి ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానిక నాయకులకు సూచించారు.ఆయన ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, సన్నిహితులు తీవ్ర దు:ఖంలో ఉన్నారని, అలాంటి సమయంలో వారు ఒంటరిని కాకుండా తమ కుటుంబం అనుభూతిని కలిగేలా చేయడం ఎంతో ముఖ్యం అని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ కూడా శ్రీధర్‌గౌడ్ కుటుంబాన్ని ఓదార్చారు. శ్రీధర్‌గౌడ్ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటాం, ఏ విషయమైన వారి సమస్యలకు మన సహకారం అందిస్తామన్నారు. నివాళులర్పించిన వారిలో కడెంపల్లి సదానందంగౌడ్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి, కడెంపల్లి సాయి, యువనాయకుడు శివచారి, మేకల రాఘవేందర్‌యాదవ్, అనిల్,కిరణ్, డేవిడ్ తదితరులు ఉన్నారు.



స్వచ్ఛతహీసేవ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

## 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతహీసేవ

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతహీసేవ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమీషనర్ సాబేర్‌ఆలీ ఆదేశాల మేరకు స్వచ్ఛతహీసేవ కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే ఈకార్యక్రమంలో చేపట్టే అంశాలపై బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. 15 రోజుల పాటు నిర్వహించే స్వచ్ఛతహీసేవలో పట్టణంలోని వార్డులో పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన సదస్సులు జరుగుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు అధికారులు మధు, సందీప్, యదేశ్, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.

**మణికంఠ రియల్ ఎస్టేట్ అన్నప్రాద వితరణ**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎఫ్‌సీనగర్ దత్తాత్రేయనగర్ బ్యూటీనెస్ట్‌కాలనీలో గణేశ్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ గావించారు. గణేశ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికంఠ రియల్‌ఎస్టేట్ ఆధ్వర్యంలో గడ్డం వేణునేత నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు, 3వ వార్డు కౌన్సిలర్ బొక ్క సంగీత ప్రభాకర్‌రెడ్డిలు విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వినాయకునికి పూజలు చేయగా వారిని శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండపం అధ్యక్షులు గడ్డం వేణునేత, బాల్‌రెడ్డి, సైదులు, సెర్వోరాజు, మహేశ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**డైమండ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో డైమండ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయకున్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా నిర్వహకులు వారిని శాలువాతో సన్మానించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో గణేశ్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ ఆర్.యాదగిరియాదవ్, మాజీ వార్డుస భ్యులు బర్ల దేవేందర్, సోమసాని రమేశ్, నాయకులు బర్ల రాధాకృష్ణ, అంజనేయులు, శశిధరణ్, అబ్బసాని పొన్నయ్యయాదవ్, నాగభూషణంచారీ, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్, హనుమంతు, భాను, ప్రణయ్, ప్రశాంత్, ప్రవీణ్, బాల, పరిపూర్ణచారీ, రాకేశ్, భార్గవ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వనమోదుకు అపూర్వస్పందన

**జహీరాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు బి.బి.పాటిల్**

**జోగిపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** దేశంలో సభ్యత్వనమోదులో బిజెపి పార్టీ అగ్రస్థానంలో ఉందని, ఇందుకు ప్రధాన కారణం ప్రధాని నరేంద్రమోడీయేనని జహీరాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు బి.బి.పాటిల్ అన్నారు. ఆదివారంనాడు జోగిపేటలోని క్లాక్‌టవర్ వద్ద ఏర్పాటుచేసిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన నరేంద్రమోడీ దేశాభివృద్ధితోపాటు దేశరక్షణకు చేస్తున్న కృషి, దేశ ప్రజల సంక్షేమానికి ఆయన చేస్తున్న కృషిపట్ల అందరూ ఆకర్షితులౌతున్నట్లు తెలిపారు. ఈమేరకు సభ్యత్వం తీసుకునేందుకు చాలామంది ఉత్సాహంగా ఉన్నారని, అందుకని బిజెపి నాయకులు క్రియాశీలకంగా పనిచేసి సాధ్యమైనంత ఎక్కువమందికి పార్టీ సభ్యత్వం ఇవ్వాలని సూచించారు. అనంతరం పలువురికి సభ్యం ఇచ్చారు. అంతకుముందు స్థానిక బిజెపి నాయకులు బి.బి.పాటిల్‌ను ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.ప్రభాకర్‌గౌడ్, సీనియర్ బిజెపి నాయకులు ప్రభాత్‌కుమార్, పల్వట్ల జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్లు పులుగు గోపాల్‌రావు, గాజుల నవీన్, నాయకుల గాజుల అనిల్‌కుమార్, రవీందర్‌గౌడ్, ఉల్వాల వెంకటేశం, వెల్డింగ్ మాణయ్య, కడాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిజాం ప్రభుత్వాన్ని తరిమికొట్టింది కమ్యూనిస్టులే

**సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**

**హుస్నాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**

నిజాం ప్రభుత్వాన్ని తరిమికొట్టింది కమ్యూనిస్టులే అని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు.ఆదివారం రోజున తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంటకస్వామితో కలసి హాజరయ్యారు.ఈసందర్భంగా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అణభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం మాతృదేశ ,వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాటి నిజాం ప్రభుత్వంపై రైతాంగ సాయుద పోరాటాన్ని గుర్తు చేశారు.అప్పుడు జరిగిన చరిత్రను బిజెపి హిందూ,ముస్లీం మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించడం సిగ్గుచేటన్నారు. అనంతరం అణభేరి విగ్రహం నుండి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మీదుగా మహ్మదాపూర్‌లోని అమరవీరుల స్థూపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని నిజాం నవాబు తన ఆదీనంలో పెట్టుకుని హైదరాబాద్‌ను ప్రత్యేక దేశంగా పాలన సాగించి దొరలు,దేశ్‌ముక్‌లు,జమిందార్‌లు, జాగీర్‌దార్‌లు,రజాకార్లతో పన్నుల రూపంలో ప్రజలను చిత్ర హింసలు చేస్తుంటే బద్దం ఎల్లారెడ్డి,రావీ నారాయణరెడ్డి,ముక్దూల్ మోహినొద్దిన్,అణభేరి ప్రభాకర్‌రావులతో పాటు అనేక మంది కమ్యూనిస్టు నాయకులు తెలంగాణ రైతాంగ సాయుద పోరాటానికి పిలుపునిచ్చి నిజాంకు వ్యతిరేక పోరాటాలు నిర్వహించి 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కేదారి,జాగిరి సత్యనారాయణ,కొయ్యడ సృజన్‌కుమార్,ఎడల వనేష్,సిపిఐ పార్టీ అక్కన్నపేట మండల కార్యదర్శి కొము ్మల భాస్కర్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్,అధ్యక్షులు సంగెం మధు,ఏఐవైఎఫ్‌నాయకులు రామగళ్ల నరేష్,వేల్పుల ప్రసన్నకుమార్,లంకదాసరి కళ్యాణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డకు రాష్ట్ర పగ్గాలు ఇవ్వడం శుభ సూచకం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్‌గౌడ్**

**కొల్చారం, సెప్టెంబర్15 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పగ్గాలను బీసీ బిడ్డ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు ఇవ్వడం శుభ సూచకం అని, అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కొల్చారం మండల అధ్యక్షులు నాగులగారి మల్లేష్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మైనోద్దీన్, మహేశ్వర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కు తరలి వెళ్లారు. నూతన పీసీసీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపడుతున్న బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి కొల్చారం మండలం నుండి భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, సీనియర్ నాయకులు మైనోద్దీన్, వెంకట్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, దేవన్నగారి శేఖర్, ఓబీసీ సెల్ స్టేట్ సెక్రటరీ మురళీధర్ పంతులు, కొంగోడ్ కుమార్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గంప లక్ష్మయ్య చిన్నఘనపూర్ పీఏసీఎస్ చైర్మన్ నాగయ్య, చిన్నఘనపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, జలాల్‌పూర్ ఉప సర్పంచి పాండు యాదవ్, లక్ష్మీపతి, సీనియర్ నాయకులు పోచయ్య, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ఉత్తమ రైతును సన్మానిస్తున్న దృశ్యం

## పాడిరైతులకు అవగాహన సదస్సు..రైతుకు సత్కారం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో హెరిటేజ్ పాడి రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతాయ హెడ్ వరప్రసాద్‌రావు విచ్చేసి పాడి రైతులకు పశుపోషణ అందించేందుకు కావాల్సిన దానా మినరల్ మిక్సర్ కాల్షియం, నట్టన నివారణ మందులపై తెలియజేశారు. రైతులకు ఉచితంగా ప్రమాద భీమా ఇస్తున్నామని, పశువులకు భీమా ప్రతి పశువుకు రూ.300ల సబ్సిడీ, పాడిరైతులకు పిపిష్ లోన్లు బ్యాంకు లోన్లు ఇస్తున్నామని తెలిపారు. హెరిటేజ్ పాలు పోసిన పాడి రైతు విఠల్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఘట్‌కేసర్ బీఎంసీ మేనేజర్ ఎలగందుల బాలక్రిష్ణ, సెంటర్ ఏజెంట్ దినేష్, పాడిరైతులు వంశీ, బాబుల్‌రాజు, అంజనేయులు, మధు, రాజు, బాలరాజు, రాజు, మల్లేశ్, దేవేందర్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**బీసీ జేఏసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దామోదర్ యాదవ్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 15) :** షాద్‌నగర్ పట్టణంలోని మేధా హై స్కూల్ యాజమాన్యం అమెరికాలో ఉంటూ సిబ్బంది చేత పాఠశాల నిర్వహణ చేయిస్తూ విద్యార్థులకు అనేక సమస్యలు సృష్టిస్తున్న వైనంపై ప్రభుత్వం స్పందించి వెంటనే స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి బీసీ జేఏసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దామోదర్ యాదవ్ డిమాండ్ చేశారు. హైస్కూల్‌లో అనేక విద్యా వ్యతిరేఖ కార్యకలాపాలు ఇటీవల కాలంలో ఎన్నో చోటుచేసుకున్నాయని, దీనిపై డీఈవో, ఎంపీవో వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. మేధా స్కూల్‌లో ఇద్దరు హాస్టల్ వార్డెన్‌లపై వచ్చిన ఆరోపణలు విద్యార్థులు వారి అసభ్య తీరుపై ఫిర్యాదు చేస్తే విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను కట్ చేస్తామని బెదిరించడం లాంటి సంఘటనలపై చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వార్డెన్ రామకృష్ణను మరో మహిళా వార్డెన్‌ను వెంటనే తొలగించాలని కోరారు. విద్యార్థినిపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యవహారంలో విద్యార్థి సంఘాలు కూడా ఆందోళన చేపట్టాయని పేర్కొన్నారు. ఓవైపు ఫీజులు పెంచుతూ మరోవైపు పాఠశాల నిర్వహణను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై అధికారులు స్పందించాలన్నారు. పాఠశాలలో విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరుపై సాక్షాత్తూ ఎంఈవోనే మీడియా ముందు అభ్యంతరం వ్యక్తం చేశారని, అతడిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. డీఈవో వెంటనే స్పందించాలని, లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## కేంద్ర సహాయ మంత్రి దృష్టికి జాతీయ రహదారి సమస్య

**మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ స్పందన**

**హుస్నాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**

జాతీయ రహదారి నిర్మాణం..ఎస్సి కాలనీ వాసులకు శాపమా.. అనే శీర్షికతో ఆదివారం రోజున ప్రభాతవార్తలో ప్రచురితమైన వార్తకు కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ స్పందించారు.వార్త పత్రికలో ప్రచురితమైన కథనాన్ని భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు,11వ వార్డు కౌన్సిలర్ ఆదివారం ఉదయం ఆయన దృష్టికి తీసుకెల్లగా వెంటనే స్పందించిన మంత్రి ప్రభాతవార్త ప్రతినిధితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జాతీయ రహదారి డిఈఈ మనోహర్‌కు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అయితే ఈ విషయంలో స్పందించిన జాతీయ రహదారి అధికారి మనోహర్ సమస్యపై స్పందిస్తూ ఆ ప్రాంతంలో ఉన్న సమస్య పరిష్కరించేందుకు రోడ్డు పక్కన నిర్మించిన మురుగు కాలువలోకి నిల్వ ఉండే నీరు బయటకు వెల్లే విదంగా మోరీకి రంద్రాలు చేయాలని వర్క్ ఇంజనీర్లకు చెప్పినట్లు వివరించారు.ఇదిలా ఉండగా సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రభాతవార్త ప్రత్యేక కథనం పట్ల ఆ కాలనీ వాసులతో పాటు విషయం తెలుసుకున్న ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తూనే మోరీలకు రంద్రాలు చేయడం వల్ల తాత్కాలికంగా పరిష్కారం అవుతుందేమోగానీ శాశ్వత పరిష్కారం కాదని సమస్య పరిష్కారం కావాలంటే వెంటనే అక్కడ నుండి తొలగించిన రెండు కల్వర్టులలో కనీసం ఒక్క కల్వర్టు అయినా మల్లీ నిర్మించి కాలనీ వాసులను ఈ సమస్య నుండి శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని వేడుకుంటున్నారు.ఇదే విషయంపై ప్రభాతవార్త కాంట్రాక్టర్,వర్క్ ఇంచార్జీ సలీంతో మాట్లాడగా అక్కడికి చేరుకున్న తాను అసలు అక్కడ కల్వర్టు అవసరం లేదని,తమకు అధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుతం సమస్య పరిష్కారానికి మోరీలకు అక్కడక్కడ రంద్రాలు చేసి నీరు నిల్వ లేకుండా చూసుకుంటామన్నారు.ఒక వేళ కచ్చితంగా కల్వర్టు కావాలంటే కరీంనగర్‌లో ఉండే ఈఈని సంప్రదించి మల్లీ అనుమతులు తీసుకరండి అంటూ అలా చేస్తే తప్ప తమకు ఒరిగేది ఏమీ లేదని,అసలు కేంద్ర ప్రభుత్వం వారికి ఇచ్చిన వర్క్ ఆర్డర్‌లో ఇక్కడ కల్వర్టు వేయాలని లేదని కాస్త ఘాటుగా సమాదానం ఇవ్వగా గమనించిన కాలనీ వాసులు గ్రామస్తులు తొలగించిన ప్రదేశంలో కల్వర్టు నిర్మించకుండా వారికి సమస్యను తెచ్చారని మండిపడ్డారు.ఈ విషయంలో తమ ప్రమయం ఏమి లేదని ఏదైనా ఉంటే అధికారులతో మాట్లాడుకోండని సలీం అక్కడినుండి వెల్లిపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయాన్ని మరోసారి కేంద్ర మంత్రితో పాటు స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్‌ల దృష్టకి తీసుకెళ్లి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభాతవార్త ఎదుట తమగోడును వినిపిస్తున్నారు.ఏది ఏమైనా వార్త విషయంలో స్పందించిన కేంద్ర మంత్రితో పాటు స్థానిక మంత్రి,ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిలు సైతం ఈ విషయంపై ప్రత్యేక చొరవ తీసుకుని ఇక్కడ కల్వర్టు నిర్మాణానికి కృషి చేసి వారిని సమస్య నుండి విడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కంది కళాశాలలో ఇంజనీరింగ్ దినోత్సవం



వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

**కంది, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలోని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం మోక్షగుండం విశ్వేశ్వరాయ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇంజనీరింగ్ దినోత్సవాన్ని విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ , ప్రొఫెసర్ డాక్టర్ పి రఘురామిరెడ్డి, ప్రత్యేక అతిథిగా రిటైర్డ్ డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డాక్టర్ కె సదాశివరావు, డాక్టర్ డి కల్పనాలు హాజరయ్యారు. ఇటీవల వెలువడిన అసిస్టెంట్ ఇక్యూ్కటివ్ ఇంజనీరింగ్ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 78 మంది కళాశాల పూర్వ విద్యార్థులు అతిథులుగా హాజరయినారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ ఇంజనీరింగ్‌లో విశ్వేశ్వరాయ పాత్ర, చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పి రాఘురామిరెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి వ్యవసాయ ఇంజనీరింగ్ పాత్రను వివరించారు. ఇంజనీరింగ్‌లో భాగమైన కృత్రిమ మేధా, డ్రోన్ టెక్నాలజీ, రిమోట్ సెన్సింగ్‌ను ఉపయోగించుకుంటే కలిగే ఫలితాలపై వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ-ముగ్గురికి గాయాలు

**చౌటకూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు గాయాలకు గురైన సంఘటన మండల పరిధిలోని టార్జాన్‌పల్లి చౌరస్తా వద్ద శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. అల్లాదుర్గం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పవన్ తిల్లు (24), మండల కేంద్రమైన చౌటకూరు గ్రామానికి చెందిన మహేష్, సతీస్, రిషివర్ధన్ గాయాలపాలయ్యారు. గాయాలకు గురైన ముగ్గురిలో బుర్ర సతీస్ పరిస్థితి విషమంగా ఉంది. గాయాలకు గురైన ముగ్గురు క్షతగాత్రులు సంగారెడ్డిలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స అందు కుంటున్నారు.